# రక్త కేన్సర్‌ను తగ్గించొచ్చు



మాట్లాడుతున్న రామ్‌జీ

**ప్రజాశక్తి-ఎచ్చెర్ల**

దాతలు ముందుకు వస్తే రక్త కేన్సర్ తగ్గించే అవకాశం ఉందని, దాతలు ముందుకు రావాలని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కూన రామ్‌జీ అన్నారు. 'బ్లడ్ కేన్సర్-స్టెమ్ సెల్స్ డొనేషన్' అనే అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ఎచ్చెర్లలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీలో బుధవారం నిర్వహించారు. చెన్నయ్‌కు చెందిన ధాత్రి బ్లడ్ స్టెమ్ సెల్స్ డోనార్స్ రిజిస్ట్రీ, వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్-2 సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కూన రామ్‌జీ ముఖ్య అతిథిగా ప్రసంగించారు. రక్త కేన్సర్ ఉన్న బాధితునికి జన్యువు సరిపడే రక్తంలోని స్టెమ్ సెల్స్ అందించగలిగితే ఈ వ్యాధిని నివారించవచ్చన్నారు. ప్రతి 1000 మందిలో ఒకరికి ఇలా ఉంటుందని అన్నారు. అందుకే ప్రతి ఒక్కరూ ధాత్రి బ్లడ్ స్టెప్ సెల్స్ డోనార్స్ సంస్థలో నమోదు చేసుకోవాలని విద్యార్ధులకు, బోధకులకు సూచించారు. అన్ని పరీక్షలూ చేసి నిర్ధారించుకున్నాకే వీటిని వినియోగిస్తారని తెలిపారు. ధాత్రి సంస్థ ప్రతినిధి చేవూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రక్త కేన్సర్ బాధితుల కోసం తమ సంస్థను 2009లో ప్రారంభించామని అన్నారు. వెంటనే స్పందించి నమోదు చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ప్రొఫెసర్లు తమ్మినేని కామరాజు, పీలా సుజాత, ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జెఎల్ సంధ్యారాణి పాల్గొన్నారు.